# Goldmedal Electricals to set up ₹ 125-cr plant in Hyderabad.

## Coverage: **: Andhra Prabha**

*Date : August 09th, 2019*

# రూ.125 కోట్లతో ఫ్యాన్ల పరిశ్రమ

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** తెలంగాణలో రూ. 125 కోట్లతో ఫ్యాన్ల తయారీ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నట్టు గోల్డ్‌మెడల్ ఎలక్ట్రికల్స్ సంస్థ డైరక్టర్ కిషన్ జైన్ తెలిపారు. గత ఏడాదిలో గణనీయమైన వృద్ధిని సాధించిందని 40 శాతం వృద్ధిని సాధించిన నేపథ్యంలో రూ. 1400 కోట్ల లావాదేవీలు కొనసాగుతున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన గురువారం హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు హోటల్‌లో డైరక్టర్లు ప్రవీణ్‌జైన్, కిషన్ జైన్‌తో కలిసి మీడియాకు తెలిపారు. 1979లో విజయవాడలో ఎలక్ట్రికల్ స్విచెస్‌తో ట్రేడింగ్ వ్యాపారం ప్రారంభించినట్టు తెలిపారు. 1991లో బొంబాయిలోనూ వ్యాపారం మొదలుపెట్టామన్నారు. ప్రస్తుతం మూడు ప్రాంతాల్లో పరిశ్రమలు ఉన్నాయిన ఇప్పుడు నాలుగో పరిశ్రమగా ఫ్యాన్ల తయారీ పరిశ్రమను తెలంగాణలో ప్రారంభించబోతున్నట్టు తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే స్థల సేకరణ ప్రారంభించామన్నారు. గోల్డ్ మెడల్ ఎలక్ట్రికల్ సంస్థ వైర్లు, కేబుల్స్, స్విచెస్, హోమ్ ఆటోమేషన్, ఎంటర్‌టైన్‌మెంట్, ఎల్‌ఈడీ లైటింగ్ వంటి అన్ని విభాగాల్లో సృజనాత్మక ఉత్పత్తులు ఉన్నాయని తెలిపారు. గోల్డ్‌మెడల్ భారతదేశంలో 15 శాతం నుంచి 18 శాతం వరకు మార్కెట్ వాటాను సొంతం చేసుకుందన్నారు. ఏపీ, తెలంగాణలో 25 నుంచి 30 శాతం మార్కెట్ వాటా ఉందన్నారు. ప్రస్తుతం 22 రాష్ట్రా ల్లో 20 వేల మంది డీలర్లు మరో లక్షమంది రిటేలర్స్ ఉన్నారని తమ సంస్థలో 1000 మందికి పైగా ఉద్యోగులు కొనసాగుతున్నారని తెలిపారు.

Fri, 09 August 2019
https://epaper.prabhanews.c